నంబర్ అనాలజీ-2

నంబర్ అనాలజీ

అనాలజీ అంటే పోలిక. దాదాపు అన్ని పోటీ పరీ క్షల్లో అనాలజీపై ప్రశ్నలు వస్తున్నాయి. అనాలజీ ముఖ్యంగా మూడు రకాలు. అవి నంబర్ అనాలజీ, లెటర్ అనాలజీ, వర్డ్ అనాలజీ.

అనాలజీలో సాధారణంగా ముందు ఒక జత సంఖ్యలు గాని, అక్షరాల సమూహం గాని, పదాలు గాని ఇస్తారు. ముందుగా ఈ జతలో ఒకదానికొకటి ఎలాంటి సంబంధముందో కనుక్కోవాలి. అలాంటి సంబంధం మూడో పదంతో ఏది కలిగి ఉందో తెలుసుకోవాలి.

నంబర్ అనాలజీని పరిశీలించినట్లయితే, ఈ పోలిక పరీక్షలో మొదటి జత సంఖ్యల మధ్య ఉన్న సంబంధాన్ని కనుక్కొని, మూడో సంఖ్యతో ఇచ్చిన ఆప్షన్‌లలో ఏది మొదటి సమాధానానికి దగ్గరగా ఉందో చూసి, దానిని సమాధానంగా గుర్తించాలి.

చూడడానికి ఇది నిష్పత్తి, అనుపాతంలా కని పిస్తుంది. కాబట్టి గణితంపై ఎంతో కొంత అవగా హన ఉన్నవారు, ఈ నిష్పత్తి, అనుపాతంలో నేర్చుకున్న సూత్రమైన అంత్యముల లబ్ధం = మధ్యముల లబ్ధం ద్వారా సమాధానం కునుక్కొనే ప్రయత్నం చేస్తారు. కానీ మీరు ఇది అనాలజీ పరీక్ష అని గుర్తించి, సంఖ్యల మధ్య సంబంధాన్ని తెలిపే ప్రయత్నం చేయాలి.

నంబర్ అనాలజీలో కొన్ని ప్రశ్నలకు ఒకటి కంటే ఎక్కువ సమాధానాలు ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి మీకు తెలిసిన సమాధానం ఇచ్చిన ఆప్షన్‌లలో లేకుంటే, ప్రశ్న తప్పు ఇచ్చారు అని భావించకుండా మరో కోణంలో ఆలోచించాలి.

నంబర్ అనాలజీలో జత సంఖ్యల మధ్య కింది సంబంధాలు ఉండొచ్చు.

- వరుస ప్రధాన సంఖ్యలు రాయడం లేదా ఒక ప్రధాన సంఖ్యను మినహాయిస్తూ రాయడం.
- మొదటి సంఖ్య వర్గాన్ని లేదా ఘనాన్ని రెండో సంఖ్యగా రాయడం.
- మొదటి సంఖ్య వర్గానికి లేదా ఘనానికి 1, 2 లేదా 3 లేదా అదే సంఖ్య కలపడం గాని, తీసివేయడం గాని చేస్తూ రెండో సంఖ్యగా రాయడం.
- ఒక సంఖ్య వర్గ, ఘనాలను మొదటి, రెండో సంఖ్యలుగా రాయడం లేదా వాటికి అదే సంఖ్య లేదా ఏదైనా ఒక స్థిర సంఖ్య కలపడం లేదా తీసివేయడం.
- మొదటి సంఖ్యకు ఏదైనా ఒక స్థిర సంఖ్యను కలపడం లేదా తీసివేయడం లేదా గుణకారం చేయడం లేదా భాగహారం చేస్తూ వచ్చిన సంఖ్యను రెండో సంఖ్యగా రాయడం.
- మొదటి సంఖ్యలోని అంకెల మొత్తాన్ని లేదా లబ్ధాన్ని రెండో సంఖ్యగా రాయడం.

ఇలా నంబర్ అనాలజీపై ప్రశ్నలను ఎన్నో విధాలుగా ఇవ్వొచ్చు. ఇవే కాకుండా ఇంకా కొత్త పద్ధతుల్లో కూడా ప్రశ్నలు అడగొచ్చు. అంతేకా కుండా పైన చెప్పిన పద్ధతుల్లో మొదటి సంఖ్యను రెండో సంఖ్యగా,

రెండో సంఖ్యను మొదటి సంఖ్యగా ఇవ్వొచ్చు. నంబర్ సిరీస్‌పై వస్తున్న ప్రశ్నలను అతి స్వల్ప సమయంలో, కచ్చితమైన సమాధానాలు గుర్తించా లంటే కింది అంశాలపై సంపూర్ణ అవగాహన ఉండాలి.

- సంఖ్యలపై సాధారణ పరిజ్ఞానం
- 1 నుంచి 15 వరకు ఘనాలు
- 1 నుంచి 35 వరకు ఘనాలు
- 100 లోపు ప్రధాన సంఖ్యలపై అవగాహన.
- భాజనీయత సూత్రాలు 11 వరకు
- సంకలన (కూడిక), వ్యవకలన (తీసివేత), గుణకార, భాగహారాలను వేగంగా, కచ్చిత మైన సమాధానాలతో చేయగలగడం.

ఉదాహరణలు

1. 7 : 11 :: 13 : .....

   ఎ) 15 బి) 17 సి) 19 డి) 21

   సమాధానం : (బి)

   7 తర్వాత ప్రధాన సంఖ్య 11. అదేవిధంగా 13 తర్వాత ప్రధాన సంఖ్య 17.

2. 3 : 9 :: 5 : .....

   ఎ) 10 బి) 15 సి) 20 డి) 25

   సమాధానం : (డి)

   మొదటి సంఖ్య 3 వర్గం 9. అదేవిధంగా 5 వర్గ సంఖ్య 25 అవుతుంది.

3. 4 : 64 :: 8 : .....

   ఎ) 120 బి) 240 సి) 512 డి) 1024

   సమాధానం : (సి)

   4 ఘన సంఖ్య 64. అదేవిధంగా 8 ఘన సంఖ్య 512

4. 6 : 42 :: 10 : .....

   ఎ) 72 బి) 100 సి) 105 డి) 110

   సమాధానం : (డి)

   మొదటి సంఖ్య ఘనానికి అదే సంఖ్య కలిపితే రెండో సంఖ్య వస్తుంది.

   $6^2 + 6 = 36 + 6 = 42$

   $10^2 + 10 = 100 + 10 = 110$

5. 7 : 350 :: 11 : .....

   ఎ) 1100 బి) 1331 సి) 1342 డి) 1353

సమాధానం : (సి)

మొదటి సంఖ్య వర్గానికి అదే సంఖ్య కలిపితే రెండో సంఖ్య వస్తుంది.

$7^3 + 7 = 343 + 7 = 350$ అదేవిధంగా

$11^3 + 11 = 1331 + 11 = 1342$

6. 10 : 50 :: 20 : .....

ఎ) 100 బి) 200 సి) పైరెండూ డి) ఏదీకాదు

సమాధానం : (సి)

మొదటి సంఖ్యను 5తో గుణిస్తే రెండో సంఖ్య వస్తుంది.

$10 \times 5 = 50, \quad 20 \times 5 = 100$

ఈ విధంగా 100 అనేది ఒక సమాధానం

మరో కోణంలో మొదటి సంఖ్య వర్గాన్ని సగం చేస్తే రెండో సంఖ్య వస్తుంది.

$\frac{10^2}{2} = \frac{100}{2} = 50,$ అదేవిధంగా

$\frac{20^2}{2} = \frac{400}{2} = 100$ అనేది మరో సమాధానం

కాబట్టి ఈ ప్రశ్నకు 100, 200లు రెండూ సరైన సమాధానాలు అవుతాయి.

7. 10 : 90 :: 15 : .....

ఎ) 210 బి) 225 సి) 240 డి) 260

సమాధానం : (ఎ)

మొదటి సంఖ్య వర్గం నుంచి అదే సంఖ్యను తీసివేస్తే రెండో సంఖ్య వచ్చింది.

$10^2 - 10 = 100 - 10 = 90$ అదేవిధంగా

$15^2 - 15 = 225 - 15 = 210$

8. 5 : 120 :: 9 : .....

ఎ) 729 బి) 720 సి) 738 డి) 90

సమాధానం : (బి)

మొదటి సంఖ్య ఘనం నుంచి అదే సంఖ్యను తీసివేస్తే రెండో సంఖ్య వచ్చింది.

$5^3 - 5 = 125 - 5 = 120$ అదేవిధంగా

$9^3 - 9 = 729 - 9 = 720$

9. 4 : 8 :: 9 : .....

ఎ) 15 బి) 20 సి) 27 డి) 81

సమాధానం : (సి)

మొదటి సంఖ్యను రెట్టింపు చేస్తే రెండో సంఖ్య వచ్చింది.

4కు రెట్టింపు 8 అదేవిధంగా 9కు రెట్టింపు 18

18 సరైన సమాధానం అవుతుంది. కానీ ఇచ్చిన ఆప్షన్‌లలో 18 లేదు.

కాబట్టి మరో కోణంలో ఆలోచిస్తే మొదటి రెండు సంఖ్యలు వరుసగా 2 వర్గ, ఘన సంఖ్యలు

$2^2 = 4$, $2^3 = 8$ అదేవిధంగా

$3^2 = 9$, తర్వాత $3^3 = 27$ రావాలి.

10. 213 : 6 :: 516 : .....

ఎ) 10 బి) 12 సి) 30 డి) 36

సమాధానం : (బి)

మొదటి సంఖ్యలోని అంకెల మొత్తం రెండో సంఖ్య అవుతుంది.

213లో 2 + 1 + 3 = 6 అదేవిధంగా

516లో 5 + 1 + 6 = 12 కావాలి.

గతంలలో వచ్చిన ప్రశ్నలు

1. _____ : 64 : : 2 : _____

(గ్రూప్-1 1983-84)

ఎ) 6, 18 బి) 4, 8

సి) 7E, B డి) 4, B

సమాధానం : (బి)

$4^3 = 64$; $2^3 = 8$

2. 248 : 403 : : 594 : _____

(VDO's 2002)

ఎ) 676 బి) 295 సి) 749 డి) 711

సమాధానం : (సి), (డి)

నిజానికి ఇచ్చిన నాలుగు ఆప్షన్‌లలో ఏదో ఒకటి మాత్రమే సరైన సమాధానం కావాలి. కానీ పొరపాటుగా రెండు సరైన సమాధా నాలు ఇచ్చారు. అవి

248 + 155 = 403 అదే విధంగా

594 + 155 = 749 సమాధానం అవుతుంది

మరో కోణంలో మొదటి సంఖ్యలోని అంకెల మొత్తాన్ని '2'తో భాగిస్తే రెండో సంఖ్యలోని అంకెల మొత్తం వస్తుంది.

2 + 4 + 8 =14 ÷ 2 = 7 ; 4 + 0 + 3= 7 అదే విధంగా

$5+9+4=18\div2= 9$; $7 + 1 + 1 = 9$

కాబట్టి 711 కూడా సరైన సమాధానం అవుతుంది.

3. 2 : 8 : : 5 : _____ (VDO's 2002)

ఎ) 5 బి) 25 సి) 50డి) 125

సమాధానం : (డి)

మొదటి సంఖ్య ఘనం రెండో సంఖ్య అవుతుంది.

$2^3 = 8$ అదే విధంగా $5^3 = 125$

4. 10 : 99 : : 9 : _____

(VDO'S 2002)

ఎ) 89 బి) 79 సి) 80డి) 98

సమాధానం : (సి)

మొదటి సంఖ్య వర్గం నుంచి 1 తీసివేస్తే రెండో సంఖ్య వస్తుంది.

$10^2 – 1 = 100 – 1 = 99$

$9^2 – 1 = 81 – 1 = 80$

5. 225 : 15 : : 625 : __ (VDO'S 2002)

ఎ) 35 బి) 23 సి) 25డి) 34

సమాధానం : (సి)

మొదటి సంఖ్య ధన వర్గ మూలం రెండో సంఖ్య.

225 ధన వర్గమూలం 15. అదే విధంగా

625 ధన వర్గమూలం 25.

6. 6 : 18 : : 4 : _____ (CBI 1995)

ఎ) 2 బి) 6సి) 8 డి) 16

సమాధానం : సి

మొదటి సంఖ్య వర్గంలో సగం రెండో సంఖ్య అవుతుంది.

అదే విధంగా

$\frac{6^2}{2}=\frac{36}{2}=18$

$\frac{4^2}{2}=\frac{16}{2}=8$